సాక్షి విశాఖపట్నం

మంగళవారం । 6 । ఫిబ్రవరి । 2024





అభిమానుల సందడి

న్యూస్‌రీల్

డీసీపీ-2 సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీపీ-2 సత్యనారాయణ

విశాఖ సిటీ: విశాఖ డీసీపీ-2గా మోకా సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన కె.ఆనందరెడ్డి ఇటీవల ఇంటెలిజెన్స్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విజయవాడ డీసీపీగా పనిచేసిన సత్యనారాయణ విశాఖ డీసీపీగా వచ్చారు. ఛార్జ్ తీసుకున్న అనంతరం ఆయన నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఆయనతో పాటు ఏడీసీపీ(ఎస్‌బీ)గా ఎస్.వెంకటరావు, ఏడీసీపీ(ఏఆర్)గా బి.నారాయణరావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం సీపీని కలిశారు.

22 నుంచి ఐద్వా జాతీయ సమావేశాలు



మాట్లాడుతున్న పుణ్యవతి

డాబాగార్డెన్స్ : విశాఖలో ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ కార్యవర్గ సమావేశాలు నిర్వహించనున్నట్టు ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి తెలిపారు. సోమవారం జగదాంబ సమీపంలోని సీఐటీయూ కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు బి.పద్మతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. 22న నగరంలో ప్రదర్శనతో పాటు బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అలాగే 26న రాష్ట్ర కార్యవర్గ సమావేశం కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులు, స్వేచ్ఛను కాలరాస్తోందని విమర్శించారు.

7న స్థాయీ సంఘ సమావేశం

డాబాగార్డెన్స్: జీవీఎంసీ స్థాయీ సంఘ సమావేశం ఈ నెల 7న నిర్వహించనున్నారు. నగర మేయర్, స్థాయి సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశంలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు సంబంధించి 80 అంశాలు సభ్యుల ఆమోదానికి చర్చకు రానున్నాయి.

నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి

- తహసీల్దార్ హత్య కేసు ఛేదనలో పోలీసుల తీరు ప్రశంసనీయం
- రెవెన్యూ అసోసియేషన్, అమరావతి జేఏసీ

మహారాణిపేట: తహసీల్దార్ రమణయ్య కేసు నిందితులను త్వరితగతిన పోలీసులు అరెస్టు చేయడంపై ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (అమరావతి ఏపీజేఏసీ) జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఆరు నెలల్లోపు నిందితుడ్ని కఠినంగా శిక్ష విధించాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడు త్రినాథ్ కోరారు. హత్య జరిగిన వెంటనే సీపీ రవిశంకర్ అప్రమత్తమై నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టి, అరెస్టు చేయడంపై అభినందలు తెలిపారు.

విశాఖ.. హ్యాట్రిక్



వికెట్ తీసిన ఆనందంలో బుమ్రా









హిట్ మ్యాన్ పోస్టర్ ప్రదర్శిస్తున్న అభిమాని



ఇంగ్లండ్ అభిమానులు



ఇంగ్లండ్ ఆటగాడు వికెట్ ఇలా ఎగిరింది



రోహిత్ శర్మతో కరచాలనం చేస్తున్న గోపీనాథ్

- వైఎస్సార్ స్టేడియంలో వరుసగా మూడు టెస్టు మ్యాచ్‌ల్లో భారత్ విజయం
- 2016లో తొలిసారి ఇంగ్లండ్, 2019లో దక్షిణాఫ్రికా. 2024లో ఇంగ్లండ్‌ని మట్టికరిపించిన భారత్



వికెట్ తీసిన ఆనందంలో..

విశాఖ స్పోర్ట్స్ : అంతర్జాతీయ క్రికెట్ అన్ని ఫార్మాట్లతో పాటు దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లకు ఆతిథ్య మిచ్చిన విశాఖలోని వైఎస్‌ఆర్ స్టేడియం సోమవారం మరో మైలురాయిను అందుకుంది. వైఎస్‌ఆర్ స్టేడియంలో ఇప్పటికి మూడు టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. మూడింట విజయాలతో ఆతిథ్య జట్టు హ్యాట్రిక్ నమోదు చేసింది. తొలిసారి ఇంగ్లండ్ జట్టుతోనే 2016లో వైఎస్‌ఆర్ స్టేడియంలో టెస్ట్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌ల్లో భారత్ 246 పరుగుల తేడాతో విజయం సాధించింది. తర్వాత 2019లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 203 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముచ్చటగా మూడో మ్యాచ్ మళ్లీ ఇంగ్లండ్ జట్టుతోనే ఆడి 106 పరుగుల తేడాతో విజయం సాధించి హ్యాట్రిక్‌ను నమోదు చేసింది. అయితే ఈ మూడు మ్యాచ్‌ల్లోనూ భారత్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌ను ఎంచుకునే విజయకేతనం ఎగుర వేయడం గమనార్హం. ఐదు రోజుల మ్యాచ్ నాలుగు రోజుల్లోనే ముగిసింది. స్టేడియంలో నిర్వహించిన బెస్ట్ అవార్డుల ప్రదానోత్సవం తర్వాత ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎస్‌ఆర్ గోపీనాథరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మ్యాచ్‌లకు అన్నిహంగులతో వైఎస్‌ఆర్ స్టేడియం ఉండటంతో మరిన్ని మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చేందుకు బీసీసీఐ సముఖత వ్యక్తం చేసిందన్నారు. విశాఖ పిచ్ పట్ల బీసీసీఐ, ఆతిథ్య జట్టు కెప్టెన్, కోచ్‌లు సైతం సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శరత్‌చంద్రరెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి మరిన్ని సంస్కరణలు చేపట్టనున్నామన్నారు.

ఇదిలా వుండగా మ్యాచ్ తొలి రోజు మూడు వేల మంది విద్యార్థులతో సహా 15వేల మంది వీక్షించగా రెండో రోజు ఐదు వేల మంది విద్యార్థులతో పాటు 14500మంది వీక్షించారు. ఇక ఆదివారం రోజు ఏడువేల మంది విద్యార్థుల్ని అనుమతించగా మొత్తంగా 19 వేల మంది, సోమవారం అనుమతించిన ఏడువేల మంది విద్యార్థులతో పాటు 17వేల మంది మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

పేదల సంక్షేమం కోసమే జగనన్న పోరాటం

- ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ
- తూర్పులో 2,760 సంఘాలకు రూ.15.28 కోట్లు ఆసరా చెక్కుల పంపిణీ



సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ హరివెంకట కుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, కార్పొరేటర్లు తదితరులు

ఎంవీపీకాలనీ: రాష్ట్రంలోని పేదల సంక్షేమం, ఆర్థిక భరోసా కోసమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పోరాటం చేస్తున్నారని విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. తూర్పు నియోజకవర్గంలో సోమవారం ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏఎస్ రాజా మైదానంలో అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గంలోని 2,760 స్వయం సహాయక సంఘాలకు చెందిన 28,103 మంది మహిళ సభ్యులకు రూ.15,38,33,118 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఈ దిశగా పేదలను, అక్కచెల్లెమ్మలను లక్షాధికారులుగా చేయడం కోసం ఆయన ప్రతిపక్షాలతో పోరాడుతున్నారన్నారు. ఇది ఓర్వలేని టీడీపీ, జనసేన వంటి పెత్తందారులు పార్టీలు ఆయనని అడ్డుకునేందుకు పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నాయన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను అడ్డం పెట్టుకొని చంద్రబాబు బురద చల్లిస్తున్నాడన్నారు. ఆ పత్రికల బూటపు కథనాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వ బడులను ఇంగ్లిష్ మీడియంలోకి మార్చితే ఆ పత్రికలు సీఎం జగన్‌పై విషం కక్కాయన్నారు. మరి చంద్రబాబు, రామోజీరావుల పిల్లలు, మనవలు ఏ మీడియంలో చదువుతున్నారని ప్రశ్నించారు. పేదల బాగుంటే చంద్రబాబు ఓర్వలేరన్నారు. మీ పిల్లలను చదివిస్తే డబ్బులిస్తాం అన్న ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. మేయర్ గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ కులం, మతం, పార్టీలు చూడకుండా ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్ సంక్షేమాన్ని చేరువ చేశారన్నారు. పేదల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీని 2024 ఎన్నికల్లో మరోసారి గెలిపించేందుకు మహిళలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, గోపాలపురం పరిశీలకుడు గన్నమనేని వెంకటేశ్వరరావు, తూర్పు నియోజకవర్గ పరిశీలకుడు మొల్లి అప్పారావు, యూసీడీ పీడీ పాపునాయుడు, జోన్-3 కమిషనర్ విజయలక్ష్మీ, ఏపీడీఓ దుర్గాప్రసాద్, తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి బీఆర్‌టీఎస్ బాధితుల సమస్యలు

వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి సమస్యలను వివరిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

సింహాచలం : అడవివరంలోని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి తొలిపావంచా నుంచి పాత అడవివరం ఉన్న బీఆర్‌టీఎస్ బాధితులందరికీ ఒకే విధంగా టీడీఆర్‌ల వేల్యూ గజానికి రూ.35వేలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా సోమవారం వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డితో కలిసి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి, వినతిపత్రం అందజేశారు. బీఆర్‌టీఎస్ బాధితుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తొలిపావంచా నుంచి పాత అడవివరం వరకు బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో నివాసితులు 75 శాతం ఇళ్లతో పాటు వారి జీవనాధారమైన షాపులను కోల్పోయారన్నారు. శాశ్వతంగా పలువురు గృహాలు కోల్పోయిన పరిస్థితి కూడా ఉందన్నారు. ముఖ్యంగా బాధితుల్లో కొంతమందికి నష్టపరిహారం కింద గజానికి రూ.15వేలు చొప్పున, మరికొందరికి గజానికి రూ.35వేలు చొప్పున టీడీఆర్‌లు విలువ ఉందన్నారు. ఆ విధంగా కాకుండా మార్కెట్ విలువ అందరికీ సమానంగా ఉండేలా గజానికి రూ.35 వేలు చొప్పున ఇవ్వాలని కోరారు. అలాగే శాశ్వతంగా గృహాలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరఫున నివాశిత స్థలం లేదా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే భీమిలి నియోజకవర్గంలో 90 శాతం జగనన్న కాలనీలలో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. భీమిలి మండలం పరిధిలో తాటితూరు, టి.నగరపాలెం, మజ్జివలస, లక్ష్మీపురం, తాళ్లవలస పంచాయతీల లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ల స్థలాలు దూరంగా ఉన్నందున వీరికి అదే మండలంలో కేటాయించేలా చూడాలన్నారు. ఉపాధి హామీ నిధులతో నిర్మించిన బీటీ రోడ్లను పూర్తి చేయడానికి రూ.15కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈమేరకు సానుకూలంగా స్పందించిన జగన్‌మోహన్‌రెడ్డి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ముత్తంశెట్టి పేర్కొన్నారు.

పేదల చదువులకు ప్రభుత్వం తోడ్పాటు

- సంక్షేమ పథకాల అమలు భేష్
- విద్యా వ్యవస్థపై దుష్ప్రచారం సరికాదు
- నాన్ పొలిటికల్ జేఏసీ చర్చాగోష్టి
- పాల్గొన్న విద్యారంగ మేధావులు, అధ్యాపకులు, విద్యార్థులు



చర్చాగోష్టిలో పాల్గొన్న విద్యావేత్తలు

విశాఖ విద్య: భవిష్యత్ తరాల బాగు కోసమని విద్యరంగానికి అత్యంత పాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంపై కొన్ని రాజకీయ పార్టీలు, పత్రికలు చేస్తున్న దుష్ప్రచారాన్ని పలువురు విద్యావేత్తలు తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ బడులు నిర్వీర్యం చేయాలనే వారి కుట్రలు, పేద విద్యార్థులను చదువులకు దూరం చేయడమే అవుతుందని అభిప్రాయపడ్డారు. విశాఖలోని ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో 'ప్రగతి బాటలో రాష్ట్ర విద్యా వ్యవస్థ' అనే అంశంపై సోమవారం చర్చా గోష్టి నిర్వహించారు. పలువురు మేధావులు చర్చాగోష్టిలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలపై వ్యక్తం చేసిన అభిప్రాయాలను వారి మాటల్లోనే...

జగన్ విజన్ ఉన్న నాయకుడు



ఎంతో గొప్ప విజన్ ఉన్న ముఖ్యమంత్రి జగన్. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన, డిజిటల్ కంటెంట్ అందించడం చారిత్రాత్మకం. ఇంగ్లిషు మీడియం చదువు లు పేద విద్యార్థులకు ఎంతో మేలు చేస్తున్నాయి. క్వాలిటీ ఎడ్యుకేషన్ అందుబాటు లో ఉంచారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలపై కూడా బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి.

– ఆచార్య హెచ్.లజపతిరాయ్, అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పూర్వ వీసీ

ప్రతి విద్యార్థికి అవకాశాలు



నాణ్యమైన విద్యను అందించే విధంగా పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రపంచ స్థాయి సామర్థ్యాలను అందిపుచ్చుకునే విధంగా నాణ్యమైన విద్య వ్యవస్థను అందుబాటులో ఉంచారు.

– ఆచార్య ఎం.జగన్నాథరావు, ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ వీసీ

మానవ వనరులు అభివృద్ధి



దేశ అభివృద్ధికి మానవ వనరులు ఎంతో కీలకం. ముఖ్యమంత్రి దృక్పథం, పనితీరు మానవ వనరుల అభివృద్ధికి దోహదపడతాయి. నైపుణ్య చదువులతో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు కల్పించేందుకు కార్పొరేట్ సంస్థలు కాలేజీలకు వస్తున్నాయి.

–ఆచార్య కె.శ్రీరామ మూర్తి, ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్

అణగారిన వర్గాలు మళ్లీ బడిబాట



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేస్తున్న సంస్కరణలు ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అణగారిన వర్గాల పిల్లలు పాఠశాల బాట పడుతున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా విద్యను వ్యవస్థనను సీఎం తీర్చిదిద్దారు. నిజాలు తెలుసుకోకుండా కొంతమంది అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదు.

–ఆచార్య టి.షారోన్ రాజు, ఏయూ విద్యా విభాగాధిపతి

ఉపాధి అవకాశాలు పెరిగాయి



సమాజంలో అట్టడుగు వర్గాల్లో అక్షరాస్యత శాతం పెరుగుతోంది. ప్రభుత్వ నూతన విధానాలతో బోధన, విద్యకు నైపుణ్యం జోడిస్తూ ప్రతీ విద్యార్థి మెరుగైన ఉద్యోగాలు సాధించే విధంగా నేటి విద్య వ్యవస్థను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.

– సీ.హెచ్. సూర్యనారాయణ, ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు

అక్షరాస్యత పెరుగుతోంది



దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా ఏపీ నిలుస్తోంది. విద్యార్థుల్లో నాలెడ్జ్, స్కిల్స్ పెంపొదించడం లక్ష్యంగా జరుగుతున్న కృషి, ముఖ్యమంత్రి విద్యా రంగంపై చూపుతున్న శ్రద్ధను ప్రశంసించాల్సిందే.

– పి.విశ్వనాథం, ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు

ఐబీ చదువులు విప్లవాత్మకం



కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఐబీ విద్యను నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం చేరవవుతోంది.దేశంలో ఏ ప్రభుత్వం చేయనన్ని సంస్కరణలను ఏపీ ప్రభుత్వం చేసింది.

– సి.వెంకటరావు, బీవీకే కళాశాల రిటైర్డ్ లెక్చరర్

9న అప్పన్న తెప్పోత్సవానికి ఏర్పాట్లు

సింహాచలం: పుష్యబహుళ అమావాస్యని పురస్కరించుకుని ఈనెల 9న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. సంబంధిత ఏర్పాట్లపై అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఆరోజు సాయంత్రం 4.30 నుంచి 5 గంటల మధ్యలో స్వామి వారు సింహగిరి నుంచి మెట్లమార్గంలో కొండదిగువ తొలి పావంచా వద్దకు చేరుకుంటారని తెలిపారు. అక్కడి నుంచి వరాహ పుష్కరిణి వద్దకు స్వామిని తీసుకెళ్లి సాయంత్రం 5.30 గంటల నుంచి తెప్పోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి 8.15 గంటల నుంచి అడవివం పురవీధిల్లో తిరువీధి ఉంటుందన్నారు. వరాహ పుష్కరిణి వద్ద గజ ఈతగాళ్లు, అదనపు బోట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. వరాహ పుష్కరిణికి భారీ ఎత్తున విద్యుద్దీపాలంకరణ, హంసాకృతి తెప్పకి విశేష పూల అలంకరణ, విద్యుద్దీప అలంకరణ చేస్తామన్నారు.

నేటి నుంచి జిల్లాలో దేవులపల్లి అమర్ పర్యటన

మహారాణిపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారుడు దేవులపల్లి అమర్ మంగళవారం నుంచి జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. మంగళవారం నుంచి 8వ తేదీ వరకు సాగే పర్యటనలో భాగంగా ఆయన జిల్లాలోని పలువురు అధికారులను, ప్రజాప్రతినిధులను కలుసుకుంటారు. వివిధ అధికారిక కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి విమానంలో విశాఖ చేరుకొని ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారు. బుధవారం 10 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో దేవులపల్లి అమర్ రచించిన 'మూడు దారులు' పుస్తకపరిచయ సభ నిర్వహించనున్నారు. ఆచార్య వి.బాలమోహన్‌దాస్ ముఖ్య అతిథిగా, సీనియర్ జర్నలిస్టు వీవీ రమణమూర్తి పుస్తక సమీక్ష చేయ నున్నారు.

అర్జీలన్నీ పరిష్కరించాలి

మహారాణిపేట: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ, పోలీస్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ మల్లికార్జున ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 277 అర్జీలు అందాయన్నారు. జీవీఎంసికి 91, రెవెన్యూకి 81, పోలీస్ శాఖకు 23, ఇతర శాఖలకు చెందిన 82 అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై పలు సూచనలను, మార్గదర్శకాలను జిల్లా అధికారులకు జారీ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో ఒక సీనియర్ అధికారి, కొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని స్పందనలో పలువురు ఫిర్యాదు చేశారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఇంటి నిర్మాణం కోసం గిఫ్టులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్‌టీఎస్ బాధితులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ కోరారు.

'జగనన్నకు చెబుదాం'కు 132 వినతులు

డాబాగార్డెన్స్: జీవీఎంసీలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 132 వినతులు వచ్చాయి. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఫిర్యాదులు స్వీకరించారు.

పోలీస్ స్పందనకు 58 ఫిర్యాదులు

దొండపర్తి: స్పందనలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.ఫకీరప్ప పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 58 ఫిర్యాదులు వచ్చాయి. జాయింట్ సీపీ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏసీపీలు, అన్ని పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ మల్లికార్జున, చిత్రంలో జేసీ మయూర్ అశోక్, డీఆర్వో మోహన్ కుమార్

ఉత్తరాంధ్ర సమస్యలపై సీఎంకు వినతి

మహారాణిపేట: వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఉత్తరాంధ్ర చైతన్య వేదిక కన్వీనర్ ఎస్.ఎస్.శివశంకర్ కోరారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని కలిసి పలు అంశాలపై వినతి పత్రం సమర్పించారు. ఉత్తరాంధ్రను శస్యశ్యామలం చేసే సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి చేపట్టే అంశాలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని శివశంకర్ కోరారు.



సీఎం జగన్‌తో ఉత్తరాంధ్ర చైతన్య వేదిక కన్వీనర్ శివశంకర్

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

విశాఖ విద్య: ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని తొమ్మిది కేంద్రాల్లో తొలిరోజు రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించారు. ఉదయం జరిగిన పరీక్షకు 578 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వీరిలో 522 మంది హాజరైనట్లు ఆర్‌ఐవో పి.మురళీధర్ తెలిపారు. మధ్యాహ్నం 512 మందికి 491 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా తనిఖీ బృందాలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆర్‌ఐవో మురళీధర్ తెలిపారు.

తహసీల్దార్ మృతిపై జిల్లా యంత్రాంగం సంతాపం

మహారాణిపేట: తహసీల్దార్ సనపల రమణయ్య మృతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ రమణయ్య హత్యకు గురికావడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందన్నారు. దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపాన్ని తెలియజేశారు. రమణయ్య ఆత్మకు శాంతి కలగాలని జిల్లా అధికారులతో కలిసి మౌనం పాటించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్, పోలీసు అధికారులు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.



తహసీల్దార్ రమణయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ మల్లికార్జున, జేసీ మయూర్ అశోక్

దేశం గర్వపడేలా విద్యార్థులు ఎదగాలి

- కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించిన నేషనల్ డిఫెన్స్ కళాశాల బృందం
- ఏపీ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు

భీమునిపట్నం: దేశం గర్వపడేలా విద్యార్థులు ఎదగాలని ఎయిర్ వైస్ మార్షల్ మనీష్‌కుమార్ గుప్త అన్నారు. విద్యారంగానికి ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సహకారం..కృషిని ఆయన అభినందించారు. భీమిలిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని న్యూఢిల్లీకి చెందిన నేషనల్ డిఫెన్స్ కళాశాల సీనియర్ అధికారుల బృందం పరిశీలించింది. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, విద్యావిధానాన్ని తెలుసుకుంది. తరగతి గదులు, బోధన తీరును పరిశీలించింది. ఇస్రో అంతరిక్ష కేంద్రం..దాని పనితీరుపై పవర్‌పాయింట్ ద్వారా విద్యార్థులు వివరించారు. యుద్ధ నౌకలు, రక్షణ రంగానికి సంబంధించిన ప్లకార్డుల పదర్శించి, వాటి వివరాలను విశదీకరించారు. బృంద సభ్యులతో ప్రతి విద్యార్థిని ఇంగ్లిష్‌లో అనర్గళంగా మాట్లడడంతో వారంతా ముగ్ధులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ఎంత శ్రద్ధ పెడుతోందో స్వయంగా తెలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వ కల్పిస్తున్న వసతులు చాలా గొప్పగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, స్వర శిక్ష అదనపు ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ గంగా కుమారి పాల్గొన్నారు.



బృందానికి స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

కొమ్మాది: ఎండాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రుషికొండలోని గీతం యూనివర్సిటీలో ఎంబీఏ రెండో సంవత్సరం చదువుతున్న చింత నాగపవన్‌రెడ్డి (24) ఆదివారం అర్ధరాత్రి బైక్‌పై రుషికొండ నుంచి ఎండాడ వస్తుండగా అదే దారిలో అదే యూనివర్సిటీకి చెందిన కె. హర్షవర్ధన్, ఎమ్.శ్యామ్ సుందర్ మరో బైక్‌పై అతి వేగంగా వచ్చారు. ఈ క్రమంలో ఎంవీవీఎస్ మూర్తి స్మృతి వనం వద్ద బలంగా వాహనాలు ఢీకొన్నాయి. నాగపవన్‌రెడ్డి సంఘటనా స్థలంలో మృతి చెందగా, హర్షవర్ధన్, శ్యామ్ సుందర్‌కు తలకు తీవ్ర గాయాలవడంతో గీతం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి విషమించడంతో నగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నాగపవన్ రెడ్డి రాజమండ్రికి చెందిన వ్యక్తి. ఈయన గీతం హాస్టల్‌లో ఉంటూ ఎంబీఏ చదువుతున్నాడు. విషయం తెలుసుకున్న తండ్రి ప్రసాద్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

విశాఖ స్పోర్ట్స్: విశాఖ వేదికగానే ఈనెల 9వ తేదీ నుంచి జరగనున్న ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి మూడు వేల మంది మెన్, వుమెన్ క్రీడాకారులు రానున్నారన్నారు. వీరందరికి నగరంలో పలు చోట్ల వసతితో పాటు భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. సమీప జిల్లాల నుంచి వచ్చే వారికి ఏయూలోను, బయట ప్రాంతాల నుంచి వచ్చే వారికి సుద్దగడ్డ, దబంద టిడ్కో గృహాల్లో వసతి సదుపాయం కల్పించాలన్నారు. స్థానిక రైల్వే స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జేసీ ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు.

గురుకులం సీవోఈలో ప్రవేశాలకు ఆహ్వానం

మధురవాడ: కొమ్మాది రిక్షా కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం బాలికల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ)లో 5వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ టి.నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 80, ఇంటర్‌లో 80 చొప్పున సీట్లు ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోగా https://apbragcet.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతిలో ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సెప్టెంబర్ 1, 2011 నుంచి 31 ఆగస్టు 2015 మధ్య జన్మించినవారై ఉండాలన్నారు. బీసీ కన్వర్టడ్ క్రిస్టియన్(బీసీసీ), ఓసీకి చెందిన వారు 1 సెప్టెంబర్ 2013 నుంచి 31 ఆగస్టు 2015 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 95509 64542, 92460 49529, 81868 97867లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ నాగమణి కోరారు.

ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్‌గా గోపినాథ్

విశాఖ విద్య: ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్‌గా గోపినాథ్ ఎన్నికయ్యారు. సోమవారం నగరంలో జేఏసీ ఆధ్వర్యంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులంతా గోపినాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో-చైర్మన్‌గా చొక్కాకుల సూర్యనారాయణ(వైఎస్సార్ టీఎఫ్), సీహెచ్.కె.మూర్తి(ఎస్ఎల్‌టీఏ), ఎన్. వెంకటరెడ్డి(ఎంఏపీఏపీ బీసీ డబ్ల్యూఆర్ఎస్), మద్దు శ్రీనివాసరావు(పీఆర్‌టీయూ), బీఎస్ఆర్ శర్మ(ఏపీసీఎల్ఏ)లను ఎన్నుకున్నారు.

బిల్డర్ ఆత్మహత్య

సీతమ్మధార: ఆర్థిక ఇబ్బందు లు తాళలేక ఓ బిల్డర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని ప్రశాంతి నిలయం అపార్ట్‌మెంట్‌లో అల్లూరి రామరాజు(60) కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. సోమవారం ఇంటి కింద ఉన్న తన కార్యాలయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ద్వారకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
S.O.P .NO: 72 OF 2024

Between:
1 Nadimpalli Dheeraj Varma
2 Nadimpalli Suraj Varma ...Petitioners
And
Additional General Manager/Personnel Rites Limited (Schedule "A" Enterprise of GOI) Rites Bhavan, No. 1, Sector-29, Gurgaon-122001 (Corporate Office) and SCOPE Minar, Lakshmi Nagar, Delhi-110092 (Registered Office) Telephone No. 0124-2571666 ...Respondents

Whereas the above named Petitioner/plaintiff has instituted a suit against you for the suit claim you are hereby summoned to appear in the court in-person or by a pleader duly instructed and able to answer all material question relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the day 23-02-2024 at 10-30 a.m in the forenoon to answer the claim and at the day fixed for your appearance is appointed for the final disposal of the suit. You must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support your defense.

Take notice that default of your appearance on that day and hour before mentioned the suit will be heard and determined in your absence.

Sd/- (ANIL BABU.K.R)
Advocate.
Amaravathi Plaza, Flat no.201A: 3rd floor, D.No.25-2-35, CMR Road, Upstairs of Union Bank, Opp. Judge Court: Visakhapatnam: Pin Code: 530020

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591)
#30-15-141, 2వ అంతస్తు, పవన్ కమర్షియల్ కాంప్లెక్స్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-20. ☎ 0891-2724155

స్థిరాస్తి అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9 (1) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి ఋణగ్రహీత: శ్రీమతి నప్పా వెంకట సత్యవతి, తండ్రి: జి అప్పారావు మరియు హామీదారు: శ్రీమతి కొల్లి శ్రీ జ్యోతి, భర్త: జి ఎస్ ఎన్ జనార్ధనరావు వారు తేదీ 31.01.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.54,89,311.57 (యాభై నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల పదకొండు రూపాయలు మరియు యాభై ఏడు పైసలు) + తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేదీ 13.03.2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 13.03.2024, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపులతో)

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ తీయవలెను లేదా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, డాబాగార్డెన్స్ బ్రాంచ్ వారి ఖాతా నెం.209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0000620 కు తేది: 11.03.2024, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2185/1993, తేది: 14.06.1993, ప్రకారం శ్రీమతి నప్పా వెంకట సత్యవతి పేరున గల ఆస్తి: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మున్సిపాలిటీ, తగరపువలస గ్రామం, సత్యనారాయణపేట, డి.నెం. 6-45-145/3, మున్సిపల్ ట్యాక్స్ అసెస్‌మెంట్ నెం. 1089007840, బ్లాక్ నెం.45, వార్డు నెం. 10, ఎస్. నెం. 68/2 నందు మొత్తం 99.5 చ॥గ॥ లేదా 83.571 చ॥మీ॥ స్థలం మరియు అందులోని గ్రౌండ్ + 2 అంతస్తుల ఆర్‌సిసి బిల్డింగ్ (ఒక్కొక్క అంతస్తు 881 చ॥అ॥ మొత్తం మూడు అంతస్తుల విస్తీర్ణం 2643 చ॥అ॥). హద్దులు: తూర్పు: పెంటపల్లి రామారావు ఇల్లు, దక్షిణం: రస్తా, పడమర: కొనుగోలుదారు ఇల్లు, ఉత్తరం: ఎస్సీ రోడ్డు.

రిజర్వు ధర: రూ. 89,00,000/- **ధరావత్తు సొమ్ము: రూ.8,90,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పొందుపరచిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, విశాఖపట్నం ఎఆర్ఎమ్ బ్రాంచ్, చీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0891-2724155, 8332956773. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 05.02.2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No.1080 of 2017 in OA No.854 of 2016
IDBI Bank Ltd., Danavaipeta Branch, Rajahmundry, East Godavari District.
Versus
Sri Gidugu Rama Chandra Sekhar & Another

To:
(CD -1) **Sri Gidugu Rama Chandra Sekhar,** S/o. Narayana Rao, D.No. 2-121, Merakapalem Village, Ponnamanda, Razole, East Godavari District.
(CD -2) **Sri Gidugu Satya Nagendra Srinivasa Rao,** S/o. Ramachandra Rao, D.No.1-2-105, Pragathi Green Home, 2A, Gitam College Road, Endada, Visakhapatnam.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA No.854/2016** an amount of **Rs.91,71,338/-** (Rupees Ninety One Lakhs Seventy One Thousand Three Hundred and Thirty Eight Only) along with pendentellite and future interest **@13.15%** per annum with yearly rests from **25-08-2016** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **29/02/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay, ...

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date : 09/11/2023)

(B.N.S.V.S.K.Bangarraju)
RECOVERY OFFICER

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
RC/187/2022 **Date : 13.12.2023**
IDBI Bank Limited, Danvaipeta, Rajahmundry, East Godavari District.
Versus
Sri Armugaswamy Sivabalakamalrajan & Others

To:
(CD -3) **Sri Bypilli Appa Rao,** S/o. Sri B. Sriramulu, D.No.11-146, Pothina Mallayyapalem Village, Madhurawada, Visakhapatnam.
(CD -4) **M/s. Guruprabha Power Limited, Rep.by its Managing Director: Sri Manepalli Suryanarayana Gupta, and Director : Sri Manepalli Seshavataram,** D.No.18-10-11/2, Marellavari Street, Bhimavaram, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA No.462/2016** an amount of **Rs.1,43,63,358/-** (Rupees One Crore Forty Three Lakhs Sixty Three Thousand Three Hundred and Fifty Eight Only) along with pendentellite and future interest **@13.25%** p.a. compounded with yearly rests w.e.f **03-05-2016** till realization/ date of payment and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **06/02/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay:

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him expect with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any proces against such property in execution of a decree for the payment of money.

16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contray to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, on this date : 13/12/2023)

(Avasarala Anil)
Recovery Officer,
Debts Recovery Tribunal, Visakhapatnam

FORM No. I.T.C.P -17
[See Rule No.52 & 53 of the Second Schedule to the Income Tax Act, 1961]
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020.
R.P.No. 319 of 2017 in O.A.No.54 of 2016
IDBI Bank Limited, Danvaipeta Branch, Rajahmundry, East Godavari District.
Versus
Sri P. Chandra Sekhara Rao & another

To
CD-1: Sri Pattikayala Chandra Sekhara Rao, S/o. Ganapathi Pattikayala, D.No.49-51-1, Flat No.401, Gowthami Radhakrishna Apartments, Santhipuram, Akkayapalem, Visakhapatnam District.
CD-2: Sri R.V. Chandra Mouli Prasad, S/o. V.P.R. Reddy, D.No.1-55-2/1, Plot No.39, Sector-1, MVP Colony, Visakhapatnam District.

Whereas in execution of Recovery Certificate dated **11.05.2017** in **O.A.No. 54/2016** issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam for an amount of **Rs.1,86,71,349/-** (Rupees one crore eighty six lakhs seventy one thousand three hundred and forty nine Only) along with pendentallite and future interest **@12.25%** p.a. compounded with yearly rests from **25.01.2016** till realization/ date of payment with cost of **Rs.2,20,573/-** (Rupees two lakhs twenty thousand five hundred and seventy three only) has become due against you, the undersigned has ordered the sale of the under mentioned immoveable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on after 15 days from the date of publication of this notice has been fixed for drawing up the **Proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SCHEDULE - B

(Property belonging to 2nd Defendant under Document No.4380/2001 registered at SRO Visakhapatnam: All that piece and parcel of the land measuring an extent of 2694 Sq.yds or 2252.45 Sq.mtrs together with Cinema Theatre popularly known as "Leela Mahal" bearing D.No.31-33-1, Asst No.237377, consisting of Auditorium, Foyer, Corridor, Generator Room, Ladies and Gents Toilets and Gents Toilets in Ground Floor, and RCC Foyer (including staircase & Projector room), AC Sheets Foyer, slabbed corridor, Store Rooms, Ladies Toilets, Gents in first floor with the plinth areas as detailed below constructed in the year 1954 covered by Block No.36, T.S. No.1176, Allipuram Ward, Dabagardens, Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam District in the State of Andhra Pradesh and **Bounded by: East** : 40 Feet Road, **West** : 40 Feet Road, **North**: Shopping Complex in the part and 50 feet Road, **South:** Compound wall of Sarswathi Theatre and upto some extent and other property of defendant i.e. vacant site consisting of AC Sheet shed bearing D.No.31-33-8.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 03rd October, 2023)

(AVASARALA ANIL)
RECOVERY OFFICER-I
Debts Recovery Tribunal , Visakhapatnam